తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 05
మంగళవారం
30 డిసెంబర్ 2025





# లాక్షణమైన అంతర్జాతీయ ప్రతిభ

## బహుముఖ కళలతో విశేష గుర్తింపు

**వైద్య రంగంతో పాటు అనేక రంగాల్లో జాతీయ-అంతర్జాతీయ అవార్డులు**

**దేశానికి గర్వకారణంగా నిలిచిన యువ వైద్యురాలు డా. లాక్ష నాయుడు పాలా**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29 (జనం సాక్షి)**

వైద్య రంగంలోనే కాకుండా అనేక విభాగాల్లో అసాధారణ ప్రతిభను చాటుతూ, జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు యువ వైద్యురాలు డా. లాక్ష నాయుడు పాలా. వైద్య విద్యలో గోల్డ్ మెడలిస్ట్‌గా నిలిచిన ఆమె, పరిశోధన, న్యాయ సలహాదారు, క్రీడలు, సైనిక సేవ, సామాజిక సేవ, కళా రంగాల్లోనూ తనదైన ముద్ర వేసి బహుముఖ ప్రతిభకు ప్రతీకగా నిలుస్తున్నారు. ఇటీవల డా. లాక్ష నాయుడు పాలాకు భారత్ భూషణ్ పురస్కారం, గ్లోబల్ హెల్త్ కేర్ ఐకాన్ - 2025, భారత్ రత్న సమాజ్ అవార్డు, డా. ఐకాన్ అవార్డు - 2025తో పాటు మరెన్నో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పురస్కారాలు లభించాయి. వైద్య సేవలు, పరిశోధనలు, సామాజిక సేవల్లో ఆమె చేసిన కృషికి ఈ అవార్డులు గౌరవ సూచికలుగా నిలుస్తున్నాయి.

**వైద్య సేవలు, పరిశోధనలు, న్యాయ రంగంలో ముందంజ**

ఫంక్షనల్, జీవనశైలి వైద్యం, చర్మ సౌందర్య వైద్యం, ఎస్తటిక్ వైద్యం రంగాల్లో నైపుణ్యం సాధించిన డా. లాక్ష, గుండె సంబంధిత వ్యాధులు, హార్మోన్ సమస్యలు, మెటబాలిక్ రుగ్మతలు, నర సంబంధిత వ్యాధులపై లోతైన పరిశోధనలు నిర్వహించారు. ఆమె చేసిన పరిశోధనలపై అంతర్జాతీయ వైద్య జర్నల్స్‌లో పలు వ్యాసాలు ప్రచురితమయ్యాయి. ప్రస్తుతం ఆమె వైద్య శాస్త్రంలో డాక్టరేట్ కొనసాగిస్తున్నారు. వైద్యంతో పాటు న్యాయ విద్యలోనూ ప్రత్యేకత సాధించిన డా. లాక్ష, క్రిమినల్ చట్టం, మానవ హక్కులు, సామాజిక న్యాయం, మహిళా హక్కులు, వైద్య మరియు ఫోరెన్సిక్ చట్టాల అంశాల్లో న్యాయ సలహాదారుగా సేవలందిస్తూ సమాజానికి తోడ్పాటు అందిస్తున్నారు.

**దేశ సేవలో కీలక పాత్ర**

భారత సైన్యంలో జాతీయ క్యాడెట్ కార్ప్స్ ద్వారా సేవలందించిన డా. లాక్ష, ఉత్తమ క్యాడెట్‌గా గుర్తింపు పొందారు. అదేవిధంగా ప్రపంచ వ్యాప్తంగా పనిచేసే యాంటీ క్రైమ్ అధికారిణిగా మహిళా భద్రత, మానవ అక్రమ రవాణా నిరోధం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.









**క్రీడల్లోనూ జాతీయ స్థాయి గుర్తింపు**

క్రీడా రంగంలోనూ డా. లాక్ష తన ప్రతిభను నిరూపించారు. చెస్‌లో చాంపియన్‌గా నిలిచి జాతీయ అవార్డు అందుకున్నారు. వాలీబాల్‌లో జట్టు కెప్టెన్‌గా విజయాలు సాధించగా, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్‌ల లోనూ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

**కళలు, సామాజిక సేవలోనూ ప్రత్యేక స్థానం**

వైద్య రంగంతో పాటు సినీ రంగం, సంగీతం, భరతనాట్యం, పాశ్చాత్య నృత్యం, వయలిన్, గిటార్ వంటి సంగీత వాయిద్యాలు, చిత్రలేఖనం, చిత్రకళ, గుర్రపు స్వారీ, అబాకస్ వంటి కళా రంగాల్లోనూ డా. లాక్ష ప్రతిభను చాటుకున్నారు. "ది ఎటర్నిటీ ఆఫ్ హ్యూమానిటీ" అనే పుస్తకం ద్వారా మానవతా విలువలను సమాజానికి చేరువ చేశారు. ఆమె స్థాపించిన ఐవిలాంశ్ జెన్వెలాక్స్ ట్రస్ట్ మరియు వరల్డ్ హ్యూమానిటేరియన్ అండ్ గ్లోబల్ పీస్ ఫెడరేషన్ ద్వారా ఆరోగ్యం, విద్య, సామాజిక సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు.

**యువతకు ఆదర్శం**

వైద్యం, న్యాయం, పరిశోధన, దేశ సేవ, క్రీడలు, కళలు, సామాజిక సేవ వంటి అనేక రంగాలను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్న డా. లాక్ష నాయుడు పాలా జీవన ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మదీనాగూడలో 13 కోట్ల విలువైన పార్కును కాపాడిన హైడ్రా

### 1000 గజాల స్థలంచుట్టూ ఫెన్సింగ్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 (జనంసాక్షి)**

శేరిలింగంపల్లి మండలం మదీనాగూడ గ్రామంలో 1000 గజాల పార్కును హైడ్రా సోమవారం కాపాడింది. దీని విలువ రూ. 13 కోట్ల వరకూ ఉంటుంది. సర్వే నంబరు 23లో ఉషోదయ ఎన్‌క్లేవ్ పేరిట హుడా అనుమతి పొందిన లే ఔట్ ఉంది. ఇందులో 1000 గజాల స్థలాన్ని పార్కుకు కేటాయించారు. జీహెచ్ ఎంసీకి ఈ మేరకు గిఫ్ట్ డీడ్ కూడా చేశారు. ఇలా ప్రజల వినియోగంలో ఉండాల్సిన పార్కు స్థలాన్ని స్థానికంగా ఉన్న ఓ పెద్దాయన కబ్జా చేసి చుట్టూ ప్రీకాస్ట్ వాల్ నిర్మించి తన ఆధీనంలో ఉంచుకున్నారు. ఇక అక్కడి నుంచి ఉషోదయ ఎన్‌క్లేవ్ నివాసితుల పోరాటం







సాగుతోంది. పార్కుకోసం కేటాయించినట్టు స్పష్టమైన వివరాలున్నా.. ఆ మేరకు పార్కును కాపాడడంలో స్థానిక యంత్రాంగం విఫలమైంది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా.. పార్కు స్థలంగానే నిర్ధారించుకుని సోమవారం ప్రహరీని కూల్చేసి.. చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. ప్రజావసరాలకు పార్కుగా కేటాయించిన స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులను కూడా ఏర్పాటు చేసింది. బడాబాబులు చేస్తున్న కబ్జాల అడ్డుకోవాలని స్థానికంగా ఉండే జీహెచ్ఎంసీ, రెవెన్యూ మండలం కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన కానీ పనులు, హైడ్రా ద్వారా సాధ్యమవుతున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## టీయూడబ్ల్యూజే-టీజేఎఫ్ మేడ్చల్ జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కోలా వెంకటేశ్వర్లు - కొలెపాక వెంకట్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (జనం సాక్షి) :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ - తెలంగాణ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీయూడబ్ల్యూజే%-%టీజేఎఫ్, హెచ్-143) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కోలా వెంకటేశ్వర్లు, కొలెపాక వెంకట్‌లు నియమితులయ్యారు. ఈ మేరకు టీయూడబ్ల్యూజే%-%టీజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కానీ మారుతి సాగర్‌లు నియామక ఉత్తర్వులను అందజేశారు. కోలా వెంకటేశ్వర్లు ది(సాక్షి, మేడ్చల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్)లను జిల్లా అధ్యక్షుడిగా, కొలెపాక వెంకట్ ది(నమస్తే తెలంగాణ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి)లను జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కోలా వెంకటేశ్వర్లు, కొలెపాక వెంకట్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీవో-252 జర్నలిస్టులను విభజించే విధంగా ఉందని





విమర్శించారు. ఈ జీవోకు తక్షణ సవరణ చేయించే దిశగా జిల్లాలోని జర్నలిస్టులందరినీ ఏకం చేసి ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. జర్నలిస్టులకు జారీ చేసిన హెల్త్ కార్డులు కార్పొరేట్ ఆసుపత్రుల్లో సమర్థవంతంగా అమలయ్యేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో జర్నలిస్టుల మధ్య ఐక్యత పెంపొందించేలా బహుముఖ కార్యక్రమాలు చేపడతామని, యూనియన్ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని వెల్లడించారు. టీయూడబ్ల్యూజే-టీజేఎఫ్ మేడ్చల్ జిల్లా కొత్త నాయకత్వం ఏర్పడటంతో జిల్లాలో జర్నలిస్టు వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## ఉపాధ్యాయుడిగా నర్సా నాయక్ అందించిన సేవలు మరువలేనివి

- నర్సా నాయక్ లాంటి గురువులే సమాజానికి నిజమైన మార్గదర్శకులు
- మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 29 (జనంసాక్షి):** ఉపాధ్యాయుడిగా నర్సా నాయక్ అందించిన సేవలు మరువలేనివని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. చెంగోల్ జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయుడిగా రేపు పదవీ విరమణ చేయనున్న సందర్భంగా ఆయన సేవలను గుర్తించి సోమవారం వారి ఇంటికి వెళ్లి పైలెట్ రోహిత్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, నర్సా నాయక్ లాంటి గురువులే సమాజానికి నిజమైన మార్గదర్శకులని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆయన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులతో పాటు బీఆర్ఎస్ నాయకులు నర్సింలు, శ్రీనివాస్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ నరేందర్ గౌడ్, సలీం, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శోభారాణి, మైనారిటీ అధ్యక్షులు యూనిస్ ఉన్నారు.

## గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ కీలకం

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్




**తాండూరు డిసెంబర్ 29(జనంసాక్షి):** గ్రామ అభివృద్ధి లో సర్పంచ్ పాత్ర అత్యంత కీలకమనిమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లా దారుర్ మండలం మైలారం గ్రామ పంచాయతీ నూతనంగా రెండోసారి సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా తన సోదరుని కూతురు బానవత్ శాంతి భాయ్ దేవేందర్ నాయక్ ను తాండూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ కిష్టమ్మ దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ మాట్లాడుతూ మైలారం గ్రామాన్ని అంచలం చెలుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఎప్పటికప్పుడు గ్రామంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ ముందుకు సాగాలన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరించగలని కోరారు.ఈ కార్యక్రమంలో మంచన్నపల్లి మాజీ సర్పంచ్ ఆర్టీసీ రాజు పరిగి రుకీ భాయ్ కానిస్టేబుల్ మూడవత్ రాజు వర్త్య రవి తదితులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు పైలెట్ భరోసా

**తాండూరు డిసెంబర్ 29(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా యాలాల మండలం గొరేపల్లి సర్పంచ్ లక్ష్మి అత్తమ్మ హన్మమ్మ అనారోగ్యానికి గురవగా పైలెట్ రోహిత్ రెడ్డి సోమవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త శివప్ప తల్లి రత్నమ్మ ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి శివప్ప కుటుంబాన్ని పరమార్శించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు రవీగౌడ్, శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లేశం, విక్రాంత్ తదితరులు ఉన్నారు.



# యువత క్రీడల్లో ప్రతిభ కనబరిస్తే స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగం

### బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి

**మర్పల్లి డిసెంబర్ 28 (జనంసాక్షి):** యువత క్రీడలపై దృష్టి సారించి ఉత్తమ ప్రతిభ కనబరిస్తే స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. గత రెండు రోజులుగా పట్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రీమియం క్రికెట్ టోర్నమెంట్ని ర్వహిస్తుండగా ఆదివారం ఫైనల్ టోర్నమెంట్లోఫైనల్ మ్యాచ్లో పెరోజ్ టీమ్, సురేష్ టీం తలపడగా, విజేతగా ఫెరోజ్ టీమ్ నిలవగా సురేష్ టీం రెండవ బహుమతి పొందారు.బెస్ట్ బౌలర్ గా మున్నాభాయ్, బెస్ట్ బ్యాట్స్మెన్ గా ఎర్రగట్టు, నిలిచారు . గెలుపొందిన జట్టులకు బహుమతులు ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు ట్రోఫీని, అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ యువకులు క్రీడల పట్ల మక్కువ పెంచుకొని క్రమశిక్షణ పట్టుదల తో ఆటలను ఆడితే మానసిక ఉల్లాసము, శరీర దారుఢ్యము, క్రీడల పట్ల మెరుగుపడే అవకాశం ఉందన్నారు. చదువుకున్న విద్యార్థులు క్రీడల పట్ల దృష్టి పెట్టి పోటీ పరీక్షలకు సిద్ధమవుతే స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చు అని సూచించారు. ఇంత పెద్ద ఎత్తున ఈ ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్ ఏర్పాటు చేసి విజయవంతంగా పూర్తి చేసినందుకు ఆర్గనైజర్లు తలారి రమేష్, తుమ్మల మల్లేష్ , ప్రత్యేక అభినందనలు తెలిపారు . టోర్నమెంట్లో పాల్గొన్న ప్రతి ఒక్క క్రీడాకారునికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్లూర్ మాజీ సర్పంచ్, ఇందిరా అశోక్ , కాంటెస్ట్ సర్పంచు సునీల్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షఫీ,మాజీ ఎంపిటిసి అంజయ్య , నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్లు జాను, రాకేష్ సీనియర్ నాయకులు బాలేష్ గఫార్, గబ్బర్ నర్సింగ్, గిటార్లపల్లి దశరథ్, హాజీ పాల్గొన్నారు.



## మృతుని కుటుంబ సభ్యులకు మనోధైర్యం

### అంత్యక్రియలకు ఆర్థిక సహాయం
### గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు



**తాండూరు డిసెంబర్ 29(జనంసాక్షి):** మృతుని కుటుంబ సభ్యులకు దేవనుర్ గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు మనోధైర్యం కల్పించారు .యాలాల మండలం దేవనుర్ గ్రామంలో సోమవారం తలారి హన్మంతు మృతి చెందారు.విషయం తెలిసిన వెంటనే మృతుని కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ రేణుకా దేవి కిషన్ రావు మృతుని నివాసానికి చెరుకుని నివాళులు అర్పించారు.అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మెట్లి.ఆశన్న, నాయకులు మంత్రి.వెంకటయ్య, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మెట్లి. కృష్ణ, గోపాల్, గోపాల్,నర్శిములు,శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ మారోసారి కైవసం

### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 29(జనంసాక్షి):**మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ పార్టీ మారోసారి కైవసం ఖాయమని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు.తాండూరు మున్సిపల్ వార్డ్ నెంబర్ 6 కు చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వెంకటేష్ (చిన్న) సోమవారం పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఅర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేసి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని అన్నారు. తాండూరు మున్సిపాలిటీ మరోమారు బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబో తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోబో ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పొన్నాల మాజీ సర్పంచ్ సత్యనారాయణ సేవలు మరువలేనివి

### మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు



**శామీర్ పేట్, డిసెంబర్ 29 (జనంసాక్షి):** పొన్నాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ బత్తిని సత్యనారాయణ దశదిన కార్య క్రమం నిర్వహించారు. ఈ దశదిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు రావు ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ,జిల్లా ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి ,మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాష్కీ శంకర్ గౌడ్ లు హాజ రయ్యారు. మాజీ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్ బత్తిని సత్యనారాయణ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి సేవలను స్మరిం చుకుంటూ మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి,ప్రజల సమస్యల పరిష్కారానికి సత్యనారాయణ నిస్వార్థంతో చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా భావంతో పనిచేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. అనంతరం సత్య నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అమరేందర్ ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## భూతగాదాలో అన్న పై తమ్ముడు దాడి

### పిడిగుద్దులు గుద్దడంతో అక్కడికక్కడే అన్న మృతి



**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి):** జిల్లేడు చౌదరిగూడ మండల పరిది పిర్జాపూ ర్ గ్రామంలో భూతగాదాలో అన్న తమ్ముల మధ్య ఘర్షణ చెలరేగి అన్న అక్కడి కకడే మృతి చేందాడు మిద్దెల వెంకటయ్యా, రాములు అనే ఇద్దరు అన్నా తమ్ములు వెంకటయ్యా కు భూమి ఇస్తానని తమ్ముడు రాములు కొంత డబ్బులు తీసుకున్నట్లు తెలిపారు ఆడబ్బులు ఇవ్వకుండానే వెరెవ్యక్తికి భూమి అమ్ముచూ పడని వెంకటయ్యా అడగటానికి వెళ్ళగానే తనపై చైచేసుకొని పిడ్డిగుద్దులు గుద్దటంతో వెంకటయ్యా (55) అక్కడికక్కడే మృతి చేందాడనీ తెలిపారు తనకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు, కూతుర్లు ఉన్నారని సమాచారం తన భార్య నర్సమ్మ పిర్యాదు తొ పోలీసులు కేసు నమోదు చెసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సాంకేతిక యుగంలోనూ వెలుగులు చిందించిన బుక్ ఫెయిర్



ఈ రోజుల్లో ఎటు చూసినా సాంకేతికతే. చర్చలలో, చదువులో, జీవితంలో – అన్నింటిలోనూ డిజిటల్ ప్రభావమే కనిపిస్తోంది. అలాం టి దూసుకుపోతున్న సాంకేతిక విప్లవ కాలంలోనూ పుస్తకం తన స్థానాన్ని కోల్పోకుండా నిలబడటం బుక్ ఫెయిర్ ఎగ్జిబిషన్ గొప్ప విజయంగా చెప్పుకోవచ్చు. ఎన్నో భావాలు, ఎన్నో కథలు, అనేక సంపుటాలతో పాఠకుల్ని ఆకట్టుకునే ప్రపంచమే పుస్తకం. అక్షరానికి అక్షరం తోడై ఆలోచనలకు జీవం పోసే శక్తి పుస్తకానికే సొంతం. అలాంటి పుస్తకాల సముద్రాలు లక్షలుగా ఒకేచోట కలిసిన ప్పుడు ఎలా ఉంటుందో చూపించిన దృశ్యమే బుక్ ఫెయిర్‌కు తరలివచ్చిన సందర్శకుల అపార సమూహం. దశాబ్దాల అనుభవం కలిగిన రచయితల నుంచి నేటి వర్ధమాన రచయితల వరకు అందరి కలయికే ఈ బుక్ ఫెయిర్. పుస్తకం అంటేనే ఒక అనంత సముద్రం అయితే, ఆ సముద్రానికి ఒడ్డుగా నిలిచిన వేదిక ఈ ప్రదర్శన. విత్తనంగా ప్రారంభమై మహావృక్షంగా ఎదిగిన బుక్ ఫెయిర్ వేలాది రచయితలకు వెలుగునిచ్చి, లక్షలాది పాఠకులకు జ్ఞానాన్ని అందిస్తోంది. ప్రతి సంవత్సరం సరికొత్త రూపంతో అందరినీ కట్టిపడేసే శక్తిని నిలుపుకుంటోంది. ఒక చిత్రంతోనే ప్రపంచాన్ని చూపగల కార్టూనిస్టులు స్వయంగా బుక్ స్టాల్స్ ఏర్పాటు చేయడం ఈ ప్రదర్శన ప్రత్యేకతను మరింత పెంచింది. రచయితలు సమూహాలుగా ఏర్పడి స్టాల్స్ పెట్టడం, నూతన రచయితలు తమ భావుకతను, విజ్ఞానాన్ని పాఠకులతో పంచుకునే ప్రయత్నం చేయడం సాహిత్యానికి కొత్త దారులు వేసింది. వర్ధమాన రచయితలు బుక్ ఫెయిర్ వేదికలపై తమ రచనలను ఆవిష్కరించడం, మేధావులు, సంఘ సంస్కర్తలు తమ అనుభవాలను పంచుతూ సమాజానికి ఉపయోగపడే అంశాలను పాఠకులకు చేరవేయడం ఈ ప్రదర్శనకు మరింత శోభను చేకూర్చాయి. ప్రభుత్వం కూడా ఈ బుక్ ఫెయిర్‌లో అనేక మార్పులు, చేర్పులకు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగిన నిర్ణయంగా నిలిచింది. బుక్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన సభాప్రాంగణాలకు తెలుగు రచయితలూ, తెలంగాణ యోధుల పేర్లు నామకరణం చేయడం వారి త్యాగాలను, రచనలను స్మరణ చేసుకునేలా ఉన్నాయి. యువతను తప్పుదారి పట్టించే మాదక ద్రవ్యాలు, మద్యం, ధూమపానం, బెట్టింగ్ వంటి వాటిపై అవగాహన కల్పించే సందేశాలను పాటల రూపంలో ప్రజలకు చేరవేయడం బుక్ ఫెయిర్‌కు సామాజిక బాధ్యతను మరింత పెంచింది. "ప్రతి పల్లెకు పుస్తకం చేరాలి" అనే సంకల్పంతో ఏర్పాటు చేసిన 'పల్లెకు పుస్తకం ? విరాళం' బాక్స్ పూర్తిస్థాయిలో నిండడం సమాజంలో పుస్తకంపై ఉన్న ప్రేమకు సజీవ నిదర్శనంగా నిలిచింది. సాంకేతికత ఎంత వేగంగా దూసుకుపోయినా మనిషిని ఆలోచన, సమాజాన్ని సంస్కారవంతంగా నిలబెట్టేది పుస్తకమే. అది మరోసారి నిరూపించిన వేదికగా ఈ 38వ బుక్ ఫెయిర్ నిలిచింది.

డాక్టర్. వై. సంజీవ కుమార్,
ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్
9493613555, 9393613555.

## మాదాపూర్‌లో గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 (జనంసాక్షి) :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గంజాయి విక్రయి స్తున్న ఓ వ్యక్తిని మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా తీగలాగితే డొంక కదిలింది. మాదాపూర్ పోలీస్ అధికారులు వెల్లడించిన ప్రకారం... ఒడిశా రాష్ట్రం మల్కాన్ గిరి జిల్లాకు చెందిన అభిలాష్ మండల్ అలియాస్ అధీర్ మండల్ బ్రతుకుతెరువు నిమిత్తం నగరానికి వచ్చి శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ పరిధి క్లెయిరా హోటల్ లో చెఫ్ గా పని చేస్తున్నాడు. అయితే ఇతను ఒడిశా నుండి భారీ మొత్తంలో గంజాయిని సేకరించి నగరానికి తీసుకువచ్చి గంజాయి సేవించే వారికి అధిక ధరలకు అమ్మతో సొమ్ము చేసుకోవడం అలవాటుగా మార్చుకు న్నాడు. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం సమయంలో ఒడిశా నుండి తెచ్చిన 3.4 కిలోల గంజాయి ని ఒడి 30జి 3469 నెంబరు గల పల్సర్ వాహనంపై తీసుకువచ్చి గాంజా సేవించే వారికి అమ్మేందుకు ప్రయత్నిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు మాదాపూర్ పోలీసులు దాడి చేసి అతనిని అదుపులోకి తీసుకోవడంతో పాటు అతని వద్దనున్న గంజాను సైతం సీజ్ చేయడం జరిగింది.

ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న అధికారులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

## మియాపూర్ పిఎస్ పరిధిలో ఇద్దరు మాదకద్రవ్యాల విక్రేతల అరెస్ట్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 (జనంసాక్షి) :** మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాలను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మియాపూర్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. మాదాపూర్ డిసిపి రితిరాజ్ వెల్లడించిన వివరాల ప్రకారం... సోమవారం ఇద్దరు వ్యక్తులు మియాపూర్ చౌరస్తా వద్ద హనుమాన్ ఆస్పదంగా తచ్చాడుతుండగా పోలీసులు పసిగట్టి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద మాదకద్రవ్యాలు ఉన్న విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో వారిని పోలీస్ స్టేషన్కు తరలించి దర్యాప్తు కొనసాగించగా మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన కేతావత్ రవి(28) భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తూ జీవనోపాధి నిమిత్తం మియాపూర్ పరిధిలో ఉంటున్నాడు. ఇతనితోపాటు మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన జేర్పుల రవి(35) వృత్తిరీత్యా ఆటో డ్రైవర్ గా పని చేస్తూ ఇదే ప్రాంతంలో కేతావత్ రవితో పరిచయం పెంచుకొని మాదకద్రవ్యాలను సేవించడం అలవాటుగా మార్చుకున్నాడు. నిందితులే ఇరువురిపై ఎన్డిపిఎస్ యాక్ట్ క్రింద కేసులను నమోదు చేసి దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# శేరిలింగంపల్లి అభివృద్ధికి కృషి చేయాలి

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 29 (జనంసాక్షి) :** ప్రస్తుతం రాష్ట్ర సచివాలయంలో కొనసాగుతున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సోమవారం రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులకై వినతులను అందజేశారు. ప్రధానంగా నూతన సంవత్సరం జనవరి మాసంలో మియాపూర్ చౌరస్తా లోని ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని, దానికి ముఖ్యఅతిథి హోదాలో విచ్చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన సిఎం తప్పకుండా ఆ కార్యక్రమానికి హాజరవుతానని భరోసా ఇచ్చినట్లు అరికపూడి వెల్లడించారు. త్వరలోనే మియాపూర్ చౌరస్తా ఫ్లై ఓవర్ ను శంకుస్థాపన చేసుకొని ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ట్రాఫిక్ రహిత సమాజంకోసం కృషి చేస్తామని గాంధీ ఆశాభావం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలనుగూర్చి ముఖ్యమంత్రికి తాను సవివరణాత్మకంగా వివరించడం జరిగిందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులకు, కొత్త ప్రతిపాదన పనులకై అదనపు ప్రత్యేక నిధులను మంజూరు చేయాలని, ఎస్ఎన్డిపి అధికారుల సమన్వయలోపం కారణంగా చెరువుల సుందరీకరణ పనులు ఆగిపోయాయని, నాలాల విస్తరణ పనులలో జాప్యం జరుగుతున్న విషయాన్ని సైతం తెలియజెప్పడం జరిగిందన్నారు.



గతంలో శంకుస్థాపన చేసిన నాలా విస్తరణ పనులు 8 మీటర్ల వరకు నిర్మించడం జరిగిందని, దానిని ప్రస్తుత అవసరాల దృష్ట్యా 20 మీటర్లు, 40 మీటర్లచొప్పున పొడిగించాలని చెబుతూ సంబంధిత అధికారులు వృధా కాలయాపన చేస్తూ పనులు పూర్తిచేయడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిని ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిందిగా కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడి పని పూర్తయ్యేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అరికపూడి మీడియాకు వివరించారు.

## పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా

### మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు కె. రాజిరెడ్డి

**దోమ డిసెంబర్ 29 (జనంసాక్షి):** అప్పులు చేసి గ్రామాల అభివృద్ధికి ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులు అడిగితే మాజీ సర్పంచులను అరెస్టులు చేయడం పట్ల దోమ మండల మాజీ సర్పంచుల సంగం అధ్యక్షులు కె రాజిరెడ్డి ప్రభుత్వ తీరు పై మండి పడ్డారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులు కోసం రాష్ట్ర మాజీ సర్పంచుల వేదిక పిలుపు మేరకు చలో అసెంబ్లీ కీ పలు జిల్లాల మాజీ సర్పంచుల సంగం నేతలతో కలిసి రాజిరెడ్డి హాజరు అవగా పోలీసులు అసెంబ్లీ ముందు రోడ్ల మీదనే అరెస్టులు చేసి నగరం లోని వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించారాని ఆగ్రహం వ్యక్త పరిచారు. సర్పంచులకు రావలిసిన పెండింగ్ బిల్లులను కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆరు నెలల్లోనే చెల్లిస్తామని తెలంగాణకాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో( 2023) శాసన సభ ఎన్నికల ప్రచారం లోటీపీసీసీ హోదాలో పేర్కొన్న రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక మర్చిపోయి బిల్లులు అడుగుతున్న మాజీ సర్పంచులను జైలు పాలు చేస్తున్నాడు. అని ఆవేదన వ్యక్త పరిచారు. వికారాబాద్ జిల్లా తరుపున చలో అసెంబ్లీ కీ వెళ్తుంటే ముందస్తు అరెస్టులు చేసారన్నారు. తక్కువ జనాభా తో కొత్తగా ఎన్నికైన గ్రామపం చాయతీల తరుపున ప్రాతినిధ్యం వహించిన మాజీ సర్పంచుల గోస చెప్పరానీ విదంగా ఉందన్నారు. వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా మండలానికి రెండు కోట్ల రూపాయల చొప్పున పద్దెనిమిది ఉమ్మడి మండలాల్లో మాజీ సర్పంచులకు అందాదా ఇరవై కోట్ల రూపాయల బిల్లులు రావలిసిఉందన్నారు పెద్ద పెద్ద కాంట్రాక్టు కంపెనీలకు వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా. పన్నెండు వేలకు పైగా ఉన్న మాజీ సర్పంచులకు దాదాపు ఆరు వందల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లులు చెల్లింపులో ఎందుకు ఇంత పక్ష పాతం అని రాజిరెడ్డి అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు ఇవ్వాల్సిన గ్రాంట్లను సకాలం లో ఇవ్వక పోవడం చేసిన పనులకు బిల్లులు చెల్లించక పోవడం తోనే రాష్ట్ర వ్యాప్తంగా పాత సర్పంచులు మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారన్నారు.



## బాధిత కుటుంబానికి రూ రెండు లక్షల ఎల్ఓసి చెక్కు అందజేత



**దోమ డిసెంబర్ 29 (జనంసాక్షి):** దోమ మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన గుడిసె శ్రీనివాస్ తండ్రి వెంకటయ్య కంటి మరియు కాలి శస్త్ర చికిత్స గురించి హైదరాబాదులో గల నిమ్స్ హాస్పిటల్ లో అడ్మిట్ అయినాడు. శస్త్ర చికిత్సకు ఆర్థిక పరమైన సహాయంకు గాను పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ద్వారా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి 2,00,000/- రూపాయల ఎల్ఓసి ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దోమ మాజీ పిఎసిఎస్ చైర్మన్ దాతన్ గారి ప్రభాకర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు సుభాష్ నాయక్, దస్తయ్య పాల్గొన్నారు.

## ఘనంగా లయన్ కెవి రమేష్ రాజు జన్మదిన వేడుకలు

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్29 (జనంసాక్షి):** లయన్ కే. వి. రమేష్ రాజు జన్మదినం సందర్బంగా ఇబ్రహీంపట్నం లోని గవర్నమెంట్ హై స్కూల్‌లో కరాటే షాటో బూడో కరాటే అసోసియేషన్ పోటీలలో గెలిచిన విద్యార్థులకు సుమారు 20 మందికి కరాటే బెల్ట్స్, సర్టిఫికేట్‌లు, స్టీల్ వాటర్ బాటిల్స్ అందచేయడం జరిగింది. రామోజీ ఫౌండేషన్ స్కూల్, నాగన్ పల్లి, జి పి హెచ్ ఎస్, ఆరుట్ల, జి హెచ్ ఎస్, ఇబ్రహీంపట్నం స్కూల్స్ కి చెందిన విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రాండ్ మాస్టర్ అశోక్ కుమార్, సురేష్, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు రాకుండానే నిర్మాణం పూర్తి

- నిర్మాణం పూర్తయిన తరువాత అనుమతులకు దరఖాస్తు
- నోటీసులు ఇచ్చామని పంచాయతీ సెక్రటరీ.. ఏది వాస్తవం
- సర్వే నెంబర్ 76లో నిర్మాణం పూర్తి.. ఆపై ఇల్లు పూర్తి



**మర్రిగూడ (జనంసాక్షి):** మండలంలో అక్రమ నిర్మాణాల జోరు రోజు రోజుకు పెరుగుతుంది.. ఆర్థిక బలం ఉంటే చాలు నన్నేమి చెయ్యలేరంటూ, కొంతమంది బడాబాబులు గ్రామీణ ప్రాంతాలలో భూములను, కొనుగోలు చేస్తూ అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వాన్ని మోసం చెయ్యడమే కాకుండా, పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్నారు. తమవెంట స్థానిక నాయకుడి అండ ఉండంటూ, వారి ఇష్టానికి హద్దులే లేకుండా పోయాయి. తక్కువ ధరలకు రైతుల నుండి భూములు కొనడం, చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేస్తూ, ప్లాట్లు, ఇతర భారీ పరిశ్రమలని పెడుతూ, కోట్లకు పడగలు ఎత్తుతున్నారు. ఏదేమైనా ప్రభుత్వం నుండి అనుమతులు లేకుండానే, కట్టడాలు పూర్తి చెయ్యడంపై సర్వత్రా విమర్శలు వినపడుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం, వారి నిఘా కరువవ్వడం కారణంగానే అక్రమ నిర్మాణాలు రాజ్యమేలు తున్నాయంటున్నారు. మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని, 76 సర్వే నెంబర్లో నిర్మాణం పనులు జరుగుతున్నాయి. చుట్టూ ప్రహరీ కోసం అన్నట్లు, పై భాగంలో గెస్ట్ హౌస్ నిర్మాణం పూర్తి స్థాయికి చేరుకుంది. ఇట్టి విషయంపై పంచాయతీ సెక్రటరీని వివరణ కోరగా, గ్రామ పంచాయతీ నుండి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, నిర్మాణం ఆపాలని నోటీసులు కూడా ఇచ్చామని తెలిపారు. కానీ సదరు యజమాని అనుమతులకు అప్లై చేసామని, త్వరలో వస్తాయని చెప్పుకొస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణం ఎలా చేస్తున్నారు.. అసలు ఆ నిర్మాణం ఎందుకోసమో అర్థం కాని పరిస్థితి..స్థానిక నాయకుడి అండదండలతో ఈ అక్రమ నిర్మాణం జరుగుతుందని, అధికారులు తమరిని ఏమీ చెయ్యలేరనే హామీతో, గదుల నిర్మాణం పూర్తి అయ్యిందంటున్నారు స్థానిక నాయకులు..!? మండల అధికారులు ఈ అక్రమ నిర్మాణంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నాచారం సర్కిల్‌ను మల్లాపూర్ సర్కిల్‌గా పునర్వ్యవస్థీకరణకు కార్పొరేటర్ల వినతి



**నాచారం (జనంసాక్షి) :** జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ని మర్యాద పూర్వకంగా కలిసి నాచారం సర్కిల్ ఆఫీస్‌ను మల్లాపూర్ సర్కిల్‌గా పునర్వ్యవస్థీకరం చాలని వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆర్. వి కర్ణన్ ని కలిసిన హౌసింగ్ బోర్డు కార్పొరేటర్ ప్రభుదాస్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సౌలభ్యం దృష్ట్యా నాచారం సర్కిల్ ఆఫీస్‌ను మల్లాపూర్ సర్కిల్‌గా పునర్వ్యవస్థీకరించాలని విజ్ఞప్తి చేసారు. అలాగే సర్కిల్ ఆఫీస్‌ను మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేస్తే పరిపాలనా సామర్థ్యం పెరగడంతో పాటు సమన్వయం మెరుగుపడి, ప్రజల ఫిర్యాదుల పరిష్కారం మరింత వేగంగా జరుగుతుందని, మల్లాపూర్ ప్రాంతంలో పట్టణాభివృద్ధి, జనాభా పెరుగుదల, పరిపాలనా ప్రాధాన్యత పెరిగిన నేపథ్యంలో ఈ మార్పు అవసరమైనదని, అన్ని డివిజన్ లకు తలమానికంగా ఉంటుందని కమిషనర్ తో చర్చించినట్లు తెలిపారు.

# ముగిసిన సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం

- 144 మంది కంటి శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**తలకొండపల్లి డిసెంబర్ 29 (జనంసాక్షి) :** ఐక్యత ఫౌండేషన్,శంకర నేత్రాలయ చెన్నై వారిచే మాడ్గుల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం సోమవారంతో ముగిసింది.మాడ్గుల మండల ప్రజలకు తొమ్మిది రోజులుగా ఉచిత కంటి సేవలు అందించిన సందర్భంగా. .ఐక్యత ఫౌండేషన్ మాడ్గుల ఇంచార్జ్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ..గత 9,రోజులుగా నిర్విరామంగా సేవలు అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఐదు రోజులుగా నడుస్తున్న కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ సోమవారంతో ముగిసిందన్నారు.ఈ శిబిరానికి మొత్తంగా 5,200 మంది వరకు హాజరవ్వగా,3,300 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహణ, చేసి 2,504 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.178 మంది పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక అయ్యారని,వీరిలో 144 మందికి విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి అయ్యాయని తెలిపారు.మాడ్గుల మండల కేంద్రంతోపాటు పరిసర ప్రాంత ప్రజలకు ఇంత పెద్ద ఎత్తున ఐక్యత ఫౌండేషన్ సేవలు అందించడం సంతోషకరంగా ఉందని,ఇంకా ముందు ముందు మరిన్ని గొప్ప కార్యక్రమాలతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు ఉన్నతమైన సేవలను అందించాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు,శ్రీపతి,శేఖర్,నాగిళ్ళ శివ,ఎరుకలి శివ,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి

### ప్రతీ చర్యకు వడ్డీతో సహా లెక్క తెలుస్తాం
### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 29 (జనంసాక్షి):** భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రాను కలిసి వికారాబాద్ జిల్లాలో కార్యకర్తలపై అక్రమ కేసులు, వేధింపుల అంశాన్ని బీఆర్ఎస్ నేతలు కలిసి ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో కాంగ్రెస్ నాయకులు అతి ఉత్సాహం దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని , అప్పుడు ప్రతీ చర్యకు వడ్డీతో సహా లెక్క తెలుస్తాం అని కాంగ్రెస్ నేతలను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మరియు జిల్లా బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

## పుట్టిన ఊరులో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చాలా వంతు సహాయం అందిస్తా

### చౌటుప్పల్ ఏసిపి పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి

**మోమిన్ పేట డిసెంబర్ 29 (జనంసాక్షి):** బూరుగుపల్లి పాఠశాలలో విద్యార్థుల కు స్పోర్ట్స్ డ్రెస్ షూస్ మరియు అంగన్వాడీ విద్యార్థులకు బుక్స్ స్టడీ మెటీరియల్ ను చౌటుప్పల్ ఏసీబీ పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు సోమవారం బూరుగుపల్లి గ్రామంలో పాఠశాల అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న విద్యార్థులకు పంపిణి చేశారు ఈ సందర్భంగా ఏసీపీ పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తన సొంత గ్రామంలో విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన సూచించారుఈ కార్యక్రమం లో బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా ఉన్న పట్లోళ్ల మధుసూదన్ రెడ్డి తన సొంత ఊరు పట్ల ప్రేమ చూపించడం ఎంతో సంతోషకరమైన విషయమని ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో మరిన్ని చేయడానికి సహకరించాలని గ్రామాభివృద్ధి లక్ష్యంగా కృషి చేయాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రభు ప్రధాన ఉపాధ్యాలు వీరేశం గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న అంగన్వాడీ టీచర్ శిల్ప వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు



## మనశాంతి, ప్రశాంతత దేవాలయాల్లోనే

### కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గోడుగు యాదయ్య
### శివనామస్మరణతో మారుమోగిన శివాలయాలు



**మొయినాబాద్, డిసెంబర్29, (జనంసాక్షి):** గ్రామాలలో దేవాలయాలను అభివృద్ధి చేసుకున్నప్పుడే ప్రజలలో భక్తిభావన పెరిగి మనశాంతి, ప్రశాంతత లభిస్తుందని కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గోడుగు యాదయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి, కనకమామిడి సంగమేశ్వర దేవాలయంలో శివనామస్మరణతో భక్తులు హోరెత్తారు. కేతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. భక్తులు దేవాలయాలను సందర్శించి మనశాంతి, ప్రశాంతత కోసం దైవదర్శనం చేసుకుంటారని తెలిపారు. ప్రతి సోమవారం కేతిరెడ్డిపల్లి గ్రామంలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకోవాలని కోరారు.

## మైలార్ దేవ్ పల్లి నూతన సిఐ కి సన్మానం



**రాజేంద్రనగర్, డిసెంబర్29 (జనంసాక్షి):** మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు నూతన ఇన్‌స్పెక్టర్‌గా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం సోమ శ్రీనివాస్ ఆయన్ను పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాయుడు, ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ ప్రజావాణికి 45 ఫిర్యాదులు

**హైదరాబాద్ సిటీ, డిసెంబర్ 29 (జనంసాక్షి):** జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 45 ఫిర్యాదులు ప్రజల నుంచి అందాయి.కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్, ఎస్ ఈ హౌసింగ్ పివి కృష్ణారావు, ఏసిపి లు ప్రదీప్ కుమార్, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం

**మొయినాబాద్, డిసెంబర్ 29, (జనంసాక్షి):** పచ్చని మామిడి తోరణాలు, పూల అలంకరణతో కనకమామిడి వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని కళ్యాణానికి అకర్షణీ యంగా అలంకరణ నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం కనకమామిడి గుట్టపై కొలువుదీరిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వేదపండితులు, పూజారులు ఘనంగా నిర్వహించారు. ఎదుర్కొల్లు కార్యక్రమం నిర్వహించి స్వామివారి అమ్మవార్ల తరపున ఒకరినొకరు అక్షింతలు చల్లుకున్నారు. అనంతరం స్వామి వారిని అమ్మవార్లను మంగళ వాయిద్యాల నడుమ పెండ్లి పందిరికి తీసుకువచ్చారు. అనంతరం కళ్యాణోత్సవం వేధపండితులు, మంత్రో చరణాల మధ్య బ్యాండు మేళాలతో వైభవంగా నిర్వహించారు. దీంతో కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి కనకమామిడి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. భార్యభర్తలు కలిసి స్వామి వారి కళ్యాణం నిర్వహించే సమయంలో స్వామి వారి పేరుతో పసుపు, కుంకుమ, పూలు, నూతన వస్త్రాలు, అక్షింతలను సమర్పించారు. కళ్యాణం నిర్వహించిన అనంతరం స్వామి, అమ్మవార్లకు ఒడిబియ్యాలు సమర్పించి భక్తులందరికి స్వామి వారి దర్శనాన్ని కల్పించారు. దీంతో కనకమామిడి గుట్టపై వెంకటేశ్వర స్వామి కళ్యాణం గోవింద నామస్మరణతో మారుమోగింది. శ్రీనివాస శ్రీ వెంకటేశ అంటూ భక్తులు స్వామి



వారిని దర్శించుకోని తీర్థప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు వేధపండితులు, పూజారులు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండా భారతిలక్ష్మికాంత్ రెడ్డి, సర్పంచ్ శ్రీదివ్యమురళీధర్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో గత పది సంవత్సరాలుగా నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు

- కాగ్నా నది పంప్ హౌస్ లో మోటర్లు మరమ్మతులకుగురి
- ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఐసియు సెంటర్ లేనందున ప్రజలకు తీవ్ర ఇబ్బందులు
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు డిసెంబర్ 29(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశం లో సోమవారం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలో మైనింగ్ పై ఆధారపడి అనేక కుటుంబాలు బతుకుతున్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. కర్ణాటక రాష్ట్రం మన రాష్ట్రానికి పోలిస్తే రాయల్టీలో అధికంగా ఉందని తెలిపారు. రాయల్టీ విషయంలో సవరణలు చేయాలని కోరారు. షాబాద్ మరియు తాండూర్ బండలకు అత్యంత ప్రత్యేకమని అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక జీవో తీసుకొచ్చారని తెలిపారు. అదేవిధంగా జిల్లా లోనే అతిపెద్ద మున్సిపాలిటీగా తాండూర్ ఉందని మున్సిపాలిటీలో గత పది సంవత్సరాలుగా నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కాగ్నా నది పంప్ హౌస్ లో మోటర్లు మరమ్మతు లకుగురి అయ్యాయని అదేవిధంగా పైపులు గత 70 నుంచి80 సంవత్సరాల క్రితంవి పూర్తిగాశిథిలా వస్థకు చేరాయని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఐసియు సెంటర్ లేనందున ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయని బైపాస్ రోడ్ విషయంలో ప్రత్యేక దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.



# జిల్లాలో యూరియా కొరత లేదని కలెక్టర్ స్పష్టం

- 773 మెట్రిక్ టన్నుల నిల్వలు అందుబాటులో
- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు : కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29(జనంసాక్షి):** మేడ్చల్?మల్కాజిగిరి జిల్లా కు అవసరమైన యూరియా ఎరువులు సరిపడా నిల్వల్లో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళనకు లోనవాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పష్టం చేశారు. జిల్లా లో ప్రస్తుతం 773 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సోమవారం ఈ విషయమై కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి యూరియా విక్రయ కేంద్రం వద్ద షామియానా ఏర్పాటు చేసి, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. యూరియా విక్రయాలు ఉదయం 6 గంటల నుంచే ప్రారంభించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు సాగుకు పూర్తిగా సరిపోతాయని, అవసరాన్ని బట్టి మరిన్ని సరఫరాలు కూడా క్రమం తప్పకుండా అందుతున్నాయని రైతులకు భరోసా ఇచ్చారు.. యూరియా పంపిణీ ప్రక్రియను సంబంధిత అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించడం, అధిక ధరలకు యూరియా విక్రయించడం వంటి అక్రమాలకు పాల్పడితే సంబంధిత వారిపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. యూరియా సరఫరాలో ఎవరైనా రైతులు సమస్యలు ఎదుర్కొంటే వెంటనే సమీప వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయకుండా, శాస్త్రీయ పద్ధతిలో మాత్రమే వినియోగించుకోవాలని రైతులను కలెక్టర్ కోరారు.



## కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతి పత్రం అందించిన భేరి రామచంద్ర యాదవ్

**నాచారం (జనంసాక్షి) :** దామాషా పద్ధతిలో బీసీలకు వాటాతో పాటు రాబోయే ఎన్నికలలో  బీసీలకే బీసీ సీట్లు కేటాయించాలి అని బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ అన్నారు. రాబోయే ఎంపిటిసి, జెడ్పిటిసి,  గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరే షన్ ఎన్నికలలో  దామాషా ప్రకారం గ్రామీణ, పట్టణ స్థాయిలో బీసీలకే సీట్లు కేటాయించాలని.అలాగే బీసీలకే చెర్మన్ పదవులు పట్టం కట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్రర్ యాదవ్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీల కోసం ఎన్నికలలో ఎక్కువ సీట్లు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, ఈ విషయం పై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం బేరి సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఉస్మానియా విద్యార్థి సంఘం నాయకులు నిరంజన్ యాదవ్, సందీప్ యాదవ్, కృష్ణ గౌడ్, రమేష్ ముదిరాజ్, పద్మశాలి సంఘం అశోక్, నాయి బ్రాహ్మణ సంఘం సాయిలు, రజక సంఘం కిషోర్, లెనిన్ యాదవ్, శశాంక్ యాదవ్, క్రాంతి కుమార్, సంతోష్ కుమార్, సంపత్ కుమార్ యాదవ్, యాదవ్ సంఘం,  బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## నేడు చేవెళ్లలో భక్తులకు ముక్కోటి వైకుంఠ దర్శనం

### ఏర్పాట్లు పూర్తి చేసిన దేవాలయం అధికారులు

**చేవెళ్ల, డిసెంబరు 29(జనంసాక్షి):** నేడు (మంగళవారం) ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా చేవెళ్ల శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామివారి దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవాలయంలో రకరకాల పూలు, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.



ముక్కోటి వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని దేవాలయంలో ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించడం జరుగుతుందని దేవాలయం ఈవో నరేందర్, దేవాలయం పౌండర్ పూజారి దేవుని వామచార్యులు తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం చేసుకునేం దుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని దేవాలయంస్వామి వారిని దర్శిం చుకునేందుకువచ్చే భక్తులకు  పూర్తి చేశామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి కృపాకు పాత్రులు కావాలని కోరారు.


## మారుమూల గ్రామాల అభివృద్ధికి సీఎం 10 లక్షల నిధులు కేటాయింపు హర్షించదగ్గ విషయం

**మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు**

**మోమిన్ పేట డిసెంబర్ 29 (జనంసాక్షి) :** మారుమూల గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ముఖ్యమంత్రి జీవన్ రెడ్డి 10 లక్షల రూపాయలు గ్రామాల అభివృద్ధి కోసం కేటాయించడం హర్షించ దగ్గ విషయమని మోమిన్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి పులి గారి బాబు పేర్కొన్నారు గ్రామాల్లో ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ లు స్టడీ హాల్ ఏర్పాటు చేయడం గ్రామ దేవతల ఆలయాలు మరమ్మతులు చేయడం గ్రామంలో వై ఫైవ్ కలెక్షన్ గ్రామాల్లో ఆరోగ్య భరోసా ఏర్పాటు చేయడం జరుగు తుందని గ్రామ సర్పంచులు ఈ నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన సూచించారు.



## నేడు,రేపు శ్రీకృష్ణస్వామి బ్రహ్మోత్సవాలు



**బొంరాస్ పేట,దుద్యాల, డిసెంబర్ 29 (జనంసాక్షి):** దుద్యాల గ్రామ శివారులోని క్రిష్ణగిరి క్షేత్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కృష్ణస్వామి 24వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించే బ్రహ్మోత్సవాలు( జాతర) ఈనెల 30, 31వ తేదీల్లో రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు .ఈనెల 30న ఆంజనేయ స్వామి సింధూర పూజ, జల కుంభాల ఊరేగింపు, పల్లకిసేవ ,ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమము రాత్రి పూట అడుగుల భజన,తోలుబొమ్మలాట ప్రదర్శన, 31న బుధవారము స్వామివారికి ప్రత్యేక పూజలు,పెరుగు బసంతం, లంక దహనం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.